కర్నూలు | నంద్యాల
వార్త
8 డిసెంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

## పిల్లల బంగారు భవిష్యత్తుకు.. పునాదులు వేయండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధిః** విజ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి అన్నారు. శనివారం బేతంచెర్ల మండలం ఆర్ఎస్‌రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లాకలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు జి రాజకమారి మాట్లాడుతూజ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యారు ్థల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి సమాజంలో మంచి గౌరవప్రదమైన స్థానంలో ఉండేలా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. అకాడమిక్ విద్యతో పాటు విద్యార్థుల్లో దాగివున్న నిద్రామైన శక్తిని వెలికితీసి ప్రొత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదే అన్నారు. వార్షిక పాఠ్యాంశాలలోఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షలకు కూడ సిద్ధమయ్యే రీతిలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విశేషకృషిచేయాలన్నారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు, విద్యాసంవత్స రంలో విద్యార్థులు ఏవిధంగా ఉన్నారు అనే అంశంపై ప్రభుత్వం ర్యాంకింగ్ ఇవ్వనుందని కలెక్టరు తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు,టివిల వ్యసనానికి గురవుతున్నారని తల్లిదండ్రులు బాధపడుతున్న తరుణంలో పిల్లల భవిష్యత్తు గురించి పిల్లల్లో మార్పు తీసుకురావాలన్నారు. పాజిటివ్ అలోచనలతో కూడిన ఆలోచన అర్థవంతంగా నేర్చుకున ్న విద్య వినయ విధేయతలతో కూడిన సత్ప్రవర్తన కలిగి ఉండి మంచి ఆహారం తీసుకోవడం ద్వారా చక్కటి ఆరోగ ్యం ఉంటే అను కున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని కలెక్టర్ శ్లోక రూపంలో వివరించారు. అనంతరం తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లికార్జున, సర్పంచ్ రాజు, ఎంపిటిసి వెంకట లక్ష్మయ్య

## ప్రతిష్టాత్మకమైన ఈటి టెక్ ట్రైబలైజర్ పురస్కారం అందుకున్న.. గురురాజ పాఠశాల

**నంద్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం ఎన్‌జిఓ కాలనీలోని శ్రీగురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు ప్రతిష్టాత్మకమైన ఈటి టెక్ పురస్కారం ప్రకటించారు. హైదరాబాద్ హైటెక్స్ నందు బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ సంస్థ గురురాజ పాఠశాల చైర్మన్ డా.పి దస్తగిరి రెడ్డికి పురస్కారాన్ని అందజేశారు. రాష్ట్ర సిలబస్ నందు అన్ని రంగాల్లో విద్యార్థులను విజ్ఞులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాలకు రాష్ట్రంలోని 20 బెస్ట్ పాఠశాలలకు ఈటి టెక్ పురస్కారాన్ని అందజేస్తారు. ఈపురస్కారాన్ని నంద్యాల పట్టణంలోని శ్రీగురు రాజ ఇంగ్లీషు మీడియం పాఠశాల చైర ్మన్ పి దస్తగిరిరెడ్డికి బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైడ్ చీఫ్ ఎడిటర్ వి బ్రహ్మం కులకర్ణి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామ చంద్రారెడ్డి పురస్కారాని అందజేశారు. గత 23 సంవత ్సరాల నుండి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, కళలు, సాంకేతిక విజ్ఞానం అంశాలలో విద్యార్థులను మమేకం చేస్తు విజ్ఞులుగా తీర్చిదిద్దుతున్న గురురాజ పాఠశాలకు స్టేట్ బెస్ట్ స్కూల్ పుర స్కారాన్ని అందజేసినట్లు డైరెక్టరు పి షేక్షావలిరెడ్డి తెలిపారు. జాతీయస్థాయి బాలోత ్సవం 2024 కాంపిటిషన్ పోటీల్లో ఏకంగా 50 బహుమతులు సాధించారని రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడా పోటీలకు 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో క్విజ్ కాంపిటేషన్, వకృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్, సైన్స్ సెమినార్ వంటి వివిధ రకాల పోటీలలో గురు రాజ విద్యార్థులు అత ్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్బంగా ఈపురస్కారాన్ని అందించారని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు.



# విద్యావ్యవస్థను.. తీర్చిదిద్దుతాం..!

- మెగా పిటిఎం ద్వారా టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బలమైన బంధం
- మెగా పేరెంట్స్‌టీచర్స్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ కలిసిన గొప్ప వేదిక మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఏ.క్యాంపు ఇందిరాగాంధీ మెమోరియల్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్‌లో మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సమావేశం అవ్వడం ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలు తెలుస్తాయని, పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుందన్నారు. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.**

**కర్నూలు డిసెంబర్ 7 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగలపై అవగాహన పెంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసుకొని స్కూల్స్‌లో విద్యార్థుల చదువుతోపాటు మోలిక సదుపాయాలు, సమస్యల గురించి మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం మంత్రి టి.జి భరత్.. విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు, వారి సూచనలు తెలుసుకున్నారు. కొంతమంది తల్లిదండ్రులు హాస్టల్లో వసతులు సరిగా లేవని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం లేదని, పరిసరాలు శుభ్రంగా లేవని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నిటిని ఒక నెల లోపల పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెడ్మాస్టర్, వార్డెన్‌ను మంత్రి ఆదేశించారు. సమస్య పరిష్కారం అవ్వకపోతే చర్యలు తీసుకుంటానన్నారు. ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం ఆర్బీఐలో ఉద్యోగం చేస్తున్న అఖిలశ్రీ అనే విద్యార్థినిని మంత్రి టి.జి భరత్ అభినందించారు. అఖిలశ్రీని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వర్చువల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశంతో వర్చువల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రయల్ రన్ జరుగుతున్న



ఈ క్లాసులు త్వరలో ప్రారంభించి 10వ తరగతి విద్యార్థులకు నాణ్యత గల విద్యను బోధించి జిల్లాలో అధిక శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ హనుమంతరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నగర కార్పొరేటర్ పద్మలత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల పట్ల.. ప్రత్యేక శ్రద్ధపెట్టాలి

**- మంచి జ్ఞానంతోనే విద్యాబుద్ధులు : ఎమ్మెల్యే**

**చాగలమర్రి, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కేవలం ఆడపిల్లలకే కాదు జాగ్రత్తలు మగ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పాలని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు శనివారం ఆమె రాష్ట్ర ప్రబుత్వం ప్రభుత్వ పాఠశాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఉపాధ్యాయుల, తల్ల్ దండ్రుల ఆత్మీయ సమావేశానికి స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. కస్తూరిబా ఎస్ఓ సునీత అధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, టిడిపి నాయకులు ఆమె ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అదే శాల మేరక రాష్ట్రవ్యాప్తంగా తల్లిద్రడులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేస్తే దేశంలో ఎక్కడా ఏరాష్ట్రంలో లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. మండల విద్యాశాఖాధికారి అను రాధ, మండల వైద్యధికారి డా.అంజలి, ఉపాధ్యా యులు, వివిధశాఖాధి కారులు, నాయకులు కొలిమి వుశేన్‌వలి, కొలిమి షరిఫ్, జెట్టి నాగరాజు, చల్లా నాగరాజుయాదవ్, గాంధీ, రాజేంద్ర, మాబులాల్, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు అన్ని విదాలుగా.. విద్యాభివృద్ధికి కృషి చేస్తా

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, డిసెంబర్07, ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు అన్ని విదాలుగా విద్య అభివృద్ధికి కృషి చేసే విదంగా ఎన్‌డిఏ ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముఖ ్య అతిధులుగా హాజరైయ్యారు. ముందుగా మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని పేపర్‌తో తయారు చేసిన పూల పూష్పాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం విద్యార్థులు వివిద సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో విద్యార్థులో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసే విదంగా కృషి చేస్తానని అన్నారు. ఆత్మకూరులో జరిగిన మెగా పేరేంట్స్, టీచర్స్ మీట్ ఇంత గొప్పగా నిర్వహించడం మొదటి సారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, సిఐ రాము, టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టి వేణు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, ప్రధానో పాధ్యాయురాలు షహాన ఉనిషా, వార్డు కౌన్సిలర్లు మిట్టకందాల మహ్బా తుల్లా, యూనుస్, 1వార్డు ఇంచార్జీ పఠాన్ వలిఖాన్, స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా, మైనార్టీ సీనియర్ నాయకులు పఠాన్ నాగూర్‌ఖాన్, నూర్‌బేగ్, రాజారెడ్డి, మల్లే ఏలిషా, వెంకటరమణ, విద్యాకమిటిచైర్మన్ తదితరులు పాల్గోన్నారు.

## బీభత్సం సృష్టించిన టిప్పర్...

**- తృటిలో తప్పిన పెను ప్రమాదం - డ్రైవర్ సేఫేనా....?**

**మిడుతూరు, డిశంబర్07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరు నుంచి నాగలూటి గ్రామానికి వెళ్లే రహదారిలో బన్నూరు చంద్రారెడ్డి పొలం వద్ద ఏపీ 39యుజీ 0459 నంబర్ గల టిప్పర్ చెట్టుకుని ఢీకొని లోపలికి చొచ్చుకొని పోయి బీభత్సం సృష్టించింది. శుక్రవారం రాత్రి భారీ తుమ్మచెట్టును ఢీకొనడంతో చెట్టు వేర్లతో పాటు కదిలి తునాతునకలయ్యింది. ఈ టిప్పర్ క్యాబిన్ డ్రైవర్ కూర్చొన్న స్థలానికి అతుక్కుపోయింది. అయితే టిప్పర్‌కు జరిగిన ప్రమాదాన్ని చూస్తే డ్రైవర్ ప్రాణాలతో ఉండడం అరుదైన విషయం. కానీ ఇక్కడ టిప్పర్ డ్రైవర్ సేఫ్. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కూడా కాలేదని టిప్పర్ నిర్వాహకులు అంటున్నారు. కానీ ఈ ప్రమాదంలో ఎలాంటి గాయాలు లేకుండా టిప్పర్ డ్రైవర్ బతికి బట్టకటట్డం అరుదైన సంఘటన అని, ఆ ప్రమాదాన్ని చూసిన ప్రతిఒక్కరూ చర్చించుకుంటున్నారు. అలాగే బన్నూరు చంద్రారెడ్డి పొలంలో ఉన్న బోరు మోటార్, టిప్పర్ ప్రమాదంలో భూమి లోపలికి జారిపోయినట్లు పలం యజమాని అంటున్నారు. ఈ సంఘటనపై రైతు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా టిప్పర్ చెట్టును ఢీకొన్న ప్రాంతానికి 50 అడుగుల దూరంలో భారీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఢీకొని ఉంటే ఊహించని ప్రమాదం నెలకొనేది. అదేవిధంగా ఈ ప్రమాద సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించి విచారిస్తున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- విద్యార్థుల బంగారు భవితకు పునాది వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- పాఠశాలల్లో తరగతి గదులు తాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం : మంత్రి బీసీ



**బనగానపల్లెరూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కలి ్పంచి వారి బంగారు భవితకు పునాది వేయాలన్నదే ప్రభుత్వ తేదేపా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కూడా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో రా ష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మన పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు అనే నినాదంతో తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా చిన్నారుల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నయన్నారు. విద్యార్థుల పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే కొద్దిపాటి శ్రద్ధ వారి ప్రతిభపాటవాలను మరింత దిద్దడంతోపాటు భవిష్యత్‌లో వారు ఉన్నత విద్యావంతులుగా మారడానికి ఇది పునాది కానుందన్నారు. నేడు విదా ్యర్థులు ఎక్కువ మంది సెల్‌ఫోన్లను వినియోగిస్తున్నారని ఇది సరైనదికాదని తల్లిదం డ్రులు ఈ విషయంలో కఠినంగా వ్యవహారించాలని మంత్రి సూచించారు.

**పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీటి సమస్య పరిష్కరిస్తాం :** పదవ తరగతి విద్యార్థులతో మంత్రి ప్రత్యేకంగా భేటీ అయి మాట్లాడారు. ఈ మేరకు తరగతులు జరుగుతున్న తీరు పై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో అదనంగా మరో రెండు తరగతి గదులు, ఒక హాల్ కావాల్సి ఉందని మంత్రి దృష్టికి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీసుకువెళ్లారు.

**రాష్ట్రస్థాయి క్రీడల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు, నగదు ప్రోత్సాహకాలు అందజేత :** పాఠశాలకు సంబంధించిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా ఆ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అలాగే ఆయా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఒక్కొక్క విద్యార్థికి రూ.1000ల నగదును మంత్రి అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆటలు, పాటలుపోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మంత్రి బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా.. ప్రభుత్వ పాఠశాలలు

**- విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించండి : సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని,డిసెంబరు 7,ప్రభాతవార్త** కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నారని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు(మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన పేరెంట్స్ మీటింగ్ ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి విద్యార్థుల చదువుల యొక్క పురోగతిని తెలుసుకుని వారిని భవిష్యత్తులో ఉన్న స్థానంలో ఉండేందుకు తల్లిదండ్రుల పాత్ర,ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. విదార్థి దశలోనే నైపుణ్యాన్ని గుర్తించాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.



## ఉపాధ్యాయులు విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించాలి

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త** ఉపాధ్యాయులు విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తిం చాలని ఆలూరు టిడిపి ఇంచార్ జ్జ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల-1లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ తరహాలో రూపొందించేందుకు సిఎం చంద్రబాబు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు కృషి చేస్తున్నారు. విద్య అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ భారతి,సర్పంచ్ అరుణదేవి, తహశీల్దార్ గోవింద్‌సింగ్, ఎంఈఓలు కోమలాదేవి, చిరంజీవిరెడ్డిలు పాల్గొన్నారు.

స్థానిక మోడల్ స్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం ఎస్ఎంసి చైర్మన్ విరుపాక్షయ్య స్వామి ఆద్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాఘవరావు,వైస్ ప్రిన్సిపల్ వీరేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యనందించాలి

**గోనెగండ్ల డిసెంబరు 7 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యభోధన చేయాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ నందు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ సమావేశంకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి హాజరయ్యారు.జ్యోతిని ప్రజ్వలించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కార్పోరేట్ పాఠశాలలో అందుతున్న చదువు కావాలని అందుకు గాను ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రుల మధ్య అవగాహన ఏర్పడేందుకు గాను ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశం వల్ల పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి సంబందాలు ఏర్పాడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ పిల్లలు ఏస్థాయిలో చదవుతున్నారనే అవకాశం ఏర్పడుతుందన్ని తెలిపారు.పదవ తరగతి,ఇంటర్‌మీడియట్ విద్యార్థులు స్పోర్ట్స్‌లో జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకురావడం పట్ల ఆయన స ంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థుల



తల్లిదండ్రుల కళలను నిజం చేయాలని కోరారు.అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కురవ కార్పోరేషన్, డెవలంప్ మెంట్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు మద్దిలేటి,ఎంపీడీవో మణిమంజరి,ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంత,మాజీ ఎంపీపీ హనుమంతు, నజీర్‌సాహెబ్,పాఠశాల విద్యకమిటీ చైర్మన్ గౌస్, మాజీ సర్పంచ్ రహంతుల్లా,పిల్లిగుండ్ల రాయుడు,నూరఅహ్మద్,భారతం రహంతుల్లా, పాఠశాల ప్రిన్సిపల్ షహినా పర్విన్,దొమ విమల,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం.. బడి వైపు ఒక అడుగు

**కర్నూలు రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు వేయాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం కర్నూలు మండలం మిలటరీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రొగ్రామ్ నారా లోకేష్ అదేశాలు రాష్ట్రంలో పెట్టడం జరిగింది. విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతే ్యక శ్రద్దపెట్టాలని పాఠశాలలో ఉపాధ్యాయులు చెపె ్ప పాఠాలను పిల్లలు ఇంటిదగ్గర కూర్చొని చదివే బాధ్యతను తల్లిదండ్రులు చూసుకోవాలని రాష్ట్రంలో ప్రతిస్కూల్‌లో ఉన్న సమస్యలు తీర్చడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్కూల్స్‌పై ప్రతే ్యక శ్రద్ద పెట్టాలని ఈసందర్భంగా ఎమెల్మే దస్తగిరి తెలిపారు.



## ఆత్మీయ సమ్మెళనంలో అపశృతి..

– పాముకాటుకు గురైన విద్యార్థి..– పాఠశాలలోని కాలు బూట్‌లో ఉన్న సర్పం..




**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** ఒకవైపు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తుండగా మరోవైపు బూటు వేసుకుంటున్న పాఠశాల విద్యార్థికి పాముకాటు వేసింది.. దీంతో ఆత్మీయ సమ్మెళనంలో అపశృతి చోటు చేసుకుంది.. వివరాలను పరిశీలిస్తే..కోసిగి గ్రామ శివార్లో ఉన్న ఏపి మోడల్‌పాఠశాలలో వడ్డ విష్ణువర్థన్ ఆచారి అనే బాలుడు 7వ తరగతి చదువుతున్నాడు.. శనివారం పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉన్న కారణంగా చెప్పులు వేసుకునివెళ్లిన విద్యార్థి విష్ణువర్థన్ ఆచారి బూట్లు వేసుకోవాలని సూచించారు.. దీంతో పాఠశాలలోనే ఓ గదిమూలలో ఉన్న బూట్లను వేసుకునేందుకువిద్యార్థి కాలును బూటులో పెట్లగానే అందులో ఉన్న సర్పం విద్యార్థిని కాటువేసింది..దీంతో కేకవేసి అక్కడే పడిపోతున్న విద్యార్థినిని గమనించిపాఠశాల సిబ్బంది హుటాహుటిన కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు..అంతలోనే పామును పట్టుకుని చంపివేసారు..కాగాప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రాథమిక చికిత్సను అందించిన తరువాత బాలుడిని ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. దీంతో మెగా ఆత్మీయసమ్మెళనంలో కాస్తా అపశృతి చోటు చేసుకుంది..అయితే పాముకాటుకు గురైన బాలుడు ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.. ఏది ఏమైనా ఇలాంటి సంఘటనలు మునుముందు జరుగకుండా గట్టి జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది..

## విద్యతో పాటు ఆట,పాటలు ఉండాలి : ఎమ్మెల్యే

ఆదోని,డిసెంబరు 7,ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు, పాటలు కూడా ముఖ్యమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్, నెహ్రూమెమోరియల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,జనసేన ఇంచార్జ్ మల్లప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంటా ఉంటే చెడు అలవాట్లకు బానిసలు కాకుండ మంచి విద్యను అభ్యసించవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో తాగునీటి సమస్య రాకుండా గట్టి చర్యలు

– పుట్టపాశంకు జలజీవన్‌మీషన్ కింద రూ.70లక్షలు మంజూరు : ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల డిసెంబరు 7 ప్రభాతవార్త :** గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూసేందు కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని పుట్టపాశం గ్రామంలో ఆయన పర్యటించారు.గ్రామంలోని పలు వీదుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కూడలిలో ఆయన ప్రసంగించారు.గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను గ్రామానికి జలజీవన్‌మీషన్ కింద రూ.70లక్షల తో ఓహెచ్‌ఆర్ ట్యాంక్,పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయిని అందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులు,ఫించన్‌లు,హౌసింగ్ ఇళ్లకు ఆన్‌లైన్ చేసుకోవడం జరుగుతుంది.కావున అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు.గ్రామంలో మరుగుదొడ్లు లేవని గ్రామస్థులు ఎమ్మెల్యేకు విన్నవించారు.ఇందుకు స్పందించిన ఆయన త్వరలో మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వరాచారి,బడేసాబ్,సీఎం హనుమంతు,బీటీ శ్రీనివాసులు,సూర్యప్రసాద్,ఎంపీడీవో మణిమంజరి,సీఐ గంగాధర్.ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ శ్రీనివాసరెడ్డి,పీఆర్ఏఈ శివశంకర్,ఏవో హేమలత పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకై మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

కర్నూలు అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్తః



ఉలిందకొండ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహిం చారు. పాఠశాల హెచ్ఎం లీలావతి అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం విజయ వంతంగా ముగించారు. ఈసమావేశం లో వక్తలు వారి వారి సందేశాలను తెలిపారు. ఎస్ఐ కిష్టప్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో దుర అలవాట్ల గురించి, సైబర్ నేరాలపై అవగాహన గురించి విద్యార్థులకు వివరించారు. హాస్టల్‌వార్డెన్ కల్పన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లు వాడరాదని తల్లిదండ్రులు పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వడం వల్ల వారుచదువుపై ఏకాగ్రతను కోల్పోతారని వివరించారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, వారు క్రమశిక్షణతో నడుచుకోవాలని తల్లిదండ్రులకు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని విద్యార్థులు నృత్యపోటీల్లో పాటల పోటీల్లో అరితేరాలని హెచ్ఎం విద్యార్థులకు తెలిపారు. పిల్లలతో మంచి నడవడికపై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్య క్రమానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, సర్పంచ్ సుంకులమ్మ, ఎంపీటిసి చంద్రకళ, ఎస్ఎంసి చైర్మన్ ఫాతిమా మండల విద్యాధికారి వనజా, గ్రామపెద్దలు యుద్ధం రమణ,పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎంఈ సర్వేను త్వరగా పూర్తిచేయాలి

**కొత్తపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎంఎస్‌ఎంఈ (మైక్రో స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్) సర్వేను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడిఓ మేరి సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆమె శనివారం మండలంలోని గువ్వలకుంట్ల, జీ విరాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరుగుతున సర్వేను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయితీలకు గాను 288 హోటల్స్, కిరాణం, జనరల్ స్టోర్స్, మెడికల్, చీరెలు, బియ్యం మిల్లులు, పురుగు మందులు, వివిధ రకాల వ్యాపారస్థులు ఆన్‌లైన్‌లో దుకాణాదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారి పూర్తి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా అన్‌లైన్‌లో సచివాలయ సిబ్బంది నమోదు చేయాలని సూచించారు. ఈసర్వేలో భాగంగా 149 మంది దుకాణదారుల సర్వే పూర్తిచేయించామన్నారు. మిగిలిన వారి పూర్తి వివరాలు త్వరగా పూర్తిచేయాలని అదేశించారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## పిల్లలకు కష్టం విలువ తెలిసేలా పెంచండి

– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలకు కష్టం విలువ తెలిసేలా పెంచాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ రాజారెడ్డి హాజరయ్యారు. ముందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి పిలుపునిచ్చి నూతన ఒరవడికి నాంది పలికారన్నారు. ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య పరిచయం ఏర్పడి విద్యార్థుల నడవడిక, వారి చదివే విధానాన్ని ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు చదువుతోపాటు లోకజ్ఞానాన్ని కూడా నేర్చుకోవాలన్నారు. విద్యతో జ్ఞానం వస్తే సమాజం లోకజ్ఞానం నేర్పుతుందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి పుస్తకపఠనంతోపాటు దినపత్రికలను చదవడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుల టంగుటూరి శీనయ్య, ప్రధానోపాధ్యాయులు గంగాధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీగౌరి, లలితమ్మ, శివనాగేశ్వరరావు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భీమా చెక్కును అందజేసిన పోస్టల్ ఇన్స్‌ఫెక్టర్

జూపాడుబంగ్లా,డిసెంబర్ 7, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాటిపాడు గ్రామానికి చెందిన బోయ చెన్నారాయుడు ఇటీవలే మృతి చెందాడు. మృతుడు గ్రామీణ తపాలా జీవిత భీమా కట్టి ఉండడంతో అతని పాలసీకి రావాల్సిన క్లెయిమ్ మొత్తం రూ.1,31,751 చెక్కును మృతుని భార్య బోయ కళావతి నామినిగా ఉండడంతో ఆమెకు చెక్కును నందికొట్కూరు పోస్టల్ ఇన్స్‌ఫెక్టర్ కె.రాఘవేంద్ర సర్పంచి వి. లక్ష్మిదేవమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఆపద కాలంలో గ్రామీణ తపాలా జీవిత భీమా కుటుంబానికి రక్షణ ఇస్తుందన్నారు.అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొందే అవకాం ఉందని తెలిపారు. అదే విధంగా ఉద్యోగస్తులకు మరియు డిగ్రీ చదివిన వారికి ప్రత్యేక జీవిత భీమా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎర్రన్న, ప్రాతకోట పోష్టుమాస్టర్ భాస్కర్, బిపియం గోపాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారొద్దు

: ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్



**ఆత్మకూరు,డిసెంబర్07,ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించి మత్తు పదార్థాలకు బానిసలుగా మారొద్దు డ్రగ్స్‌ను దూరం చేద్దాం చదువులతో భవిష్యత్‌ను తీర్చిదిద్దుకుందాం అనే విదంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కర్నూలు డిఐజి కోయ ప్రవీన్‌కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలకు చేరే విదంగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగాఉండి చదువుకు ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రఘురామాచారి, ఎస్ఐ హుసేన్‌బాష, కళాశాల అద్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకే తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం

– మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లితండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం..

వెల్దుర్తి,డిసెంబర్7,ప్రభాతవార్త



విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకే రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిందని జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని అల్లుగుండు హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి సుబ్బరాయుడు,ఎంఇఓ–2 రమేష్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ గురువుల మాటలు విని చక్కగా చదువుకోవాలని సూచించారు.మండల కేంద్రమైన వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాల,అంబేద్కర్ గురుకులంలో మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,బాలికల ఉన్నతపాఠశాలలో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర,బిసి బాలికల వసతిగ్రుహా వార్డెన్ శైలజ,జ్యోతి బా పూలే బాలికల వసతిగృహంలో ఎస్సై అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు, తల్లితండ్రులకు పలు సూచనలు చేశారు.గురువులు చెప్పిన విధంగా నడుచుకోవాలన్నారు. తెదేపా నాయకులు సుధాకర్‌గౌడ్,మాజీ జడ్పీటిసి ఐజయ్య,రామచంద్రనాయుడు,ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల విద్యాకమిటీ ఛైర్మెన్లు చిన్న,రాజేష్,సురేష్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**–ఎస్.బోయినపల్లిలో హైస్కూల్ అభివృద్ధికి రూ.10లక్షలు విరాళం...**

మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో గ్రామపెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి జిల్లాపరిషత్ హైస్కూల్ అభివృద్ధికి తమ వంతుగా రూ.10లక్షల రుపాయలు విరాళంగా ప్రకటించారు. ఉపాధ్యాయులు, తల్లితండ్రుల ఆత్మీయ సమావేశానికి హాజరైన గ్రామపెద్దలు కాంతారెడ్డికి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.అనంతరం ఆయన చేతుల మీదుగా విద్యార్థులు,తల్లితండ్రులకు బహుమతులు అందించారు.అదేవిధంగా వెల్దుర్తి కెజిబివి పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి కావేరి తండ్రి చంద్రశేఖర్ రూ.5వేలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఇందిర,కెజిబివి ప్రిన్సిపాల్ షాకీరబేగం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కిలోమీటరు నడిచివెళ్లితేనే చదువులు

**కొత్తపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలోని గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం లింగాపురానికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులు చదవుతున్నారు. సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో కొంత మంది విద్యార్థులు నడుచుకుంటూ మరి కొంతమంది విద్యార్థులు సైకిళ్ళపై వెళ్తున్నారు. రోజునడుచుకుంటూ వెళ్లడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారుల స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలి

– అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు



**కొత్తపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలని ఎస్ఐ కేశవ, జడ్పీటిసి సోమ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ ఇనాయతుల్లా, వైస్ ఎంపీపీ శింగారం వెంకటరమణలు సూచించారు. మండలంలోని గోకవరం, గువ్వలకుంట, దుద్యాల, కొత్తపల్లి, ముసలిమడుగు, ఎదురుపాడు ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు సమన్వయంతో నడుచుకుంటేనే పిల్లలను విద్యలో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు ప్లిలల పట్ల బాద్యతగా ఉండాలన్నారు. వీరితో పాటు మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఈకార్యక్రమాన్ని ఆట పాటలతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల ఉపాధ్యాయ బృందాలు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం



**పాములపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాములపాడు మండల తహశీల్దార్ సుభ్రదమ్మ, ఎస్ఐ సరేష్‌బాబు, మండల స్పెషల్ అఫీసర్ రాజు, సర్పంచ్ భాగమ్మ, పాఠశాల పిఎంసి కమిటీ చైర్మన్ వేణుగోపాల్, కో–అప్షన్ సభ్యులు జాల రాంమోహన్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, నేటి సమాజంలో సైబర్ క్రైం వల్ల ఎలాంటి మోసాలు జరుతున్నాయో విషయాన్ని ఉదాహణలతో వివరిస్తు తల్లిదండ్రులకు బలమైన సందేశాన్ని ఇచ్చారు. తహశీల్దార్ సుభద్రమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య ఉండాల్సిన సత్సంబధాలను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నాగరవీంద్ర మాట్లాడుతూ పాఠశాల నుండి ఇంటికి వెళ్లిన తరువాత పిల్లను ఎలా చదివించాలో వారి పట్ల ఎలాంటి జాగ్రత్తలు వహించాలో సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రతిజ్ఞ తల్లిదండ్రుల చేత చదివించడం జరిగింది. ఈఅద్భుతమైన కార్యక్రమానికి విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముగ్గుల పోటీలు వంటి ఆటలు నిర్వహించి కార్యక్రమాలన్ని విజయవంతం చేశారు.

## శ్రీ గుండం అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

**కొలిమిగుండ్ల, డిసెంబర్7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరుమానుపల్లె గ్రామ పరిధిలోని శ్రీ పట్టాభిరామస్వామి మందిరంలో శ్రీ గుండం అభయాంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కొన్ని కారణాల వల్ల గతంలో ఏర్పాటుచేసి ఉన్న అభయాంజనేయస్వామి విగ్రహం కొంచెం శిథిలావస్థకు చేరుకోవడంచేత అదే స్థానంలో నూతన అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## కేజీబీవీ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

– విద్యార్థులు మొబైళ్లకు దూరంగా ఉండండి – ప్రిన్సిపాల్ సుహాసిని

ఆలూరు రూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:



ఆలూరు పట్టణంలో కేజీబీవీ పాఠశాలలో శనివారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ భూపేశ్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అలాగే మొబైళ్లకు బానిసలు కాకుండా ఖాళీగా ఉన్న సమయంలో క్రీడల్లో పాల్గొనడంకాని, చదవడం కాని చేయాలన్నారు. ఇప్పుడున్న జనరేషన్‌ను బట్టి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని కాలానికి తగ్గట్లుగా మనం నడుచుకోవాలని ఆయన అన్నారు. అలాగే డ్రగ్స్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యా కమిటీ చైర్మన్ మాలపాలజ్యోతి రామకృష్ణ మాట్లాడుతూ మీకు హాస్టల్‌లో, స్కూల్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నాకాని నా దృష్టికి తీసుకురావాలని అలాగే భోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని ఆమె అన్నారు. విద్యార్థులకు సమయానికి మంచి భోజనాన్ని అందించాలని లేనియెడల ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదన్నారు. అలాగే తాగడానికి, స్నానాలు చేయడానికి నీళ్ల వారానికి ఒకసారి వస్తున్నాయని నా దృష్టికి వచ్చిందన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ విజ్ఞప్తి మేరకు హాస్టల్‌కు నాలుగు సీసీ కెమెరాలను నా తరుపున అందిస్తున్నానని అలాగే ముమ్ముందు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంపమ్మ, వార్డుమెంబర్ గౌడప్ప, సోషల్ వెల్ఫేర్ చిన్నరామకృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కక్షిదారులకు కేసుల పట్ల అవగాహన కల్పించండి

**ఆదోనిలీగల్, డిశంబర్07, ప్రభాతవార్త;** కక్షిదారులకు కేసుల పట్ల అవగాహన కల్పించాలని, కౌన్సెలింగ్ ఇచ్చి కేసులను ఎలా రాజీ చేసుకోవాలో తెలియజేయాలని జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ న్యాయవాదులకు సూచించారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని బార్ అసోసియేషన్ ప్రాంగణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.జె.సుధ మీడియేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ మీడియేషన్ ద్వారా న్యాయవాదులు కేసులను పరిష్కరించే విధానం గురించి, ఇరువురు పార్టీలకు ఏవిధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలో తెలియజేశారు. అలాగే విక్టిమ్ కాంపెన్సేషన్ స్కీం ద్వారా పార్టీలకు ఏవిధంగా న్యాయం చేయవచ్చు తదితర విషయాలపై న్యాయవాదులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ న్యాయవాదులు, జనరల్ సెక్రటరీ జి.సురేంద్రకుమార్, లతీఫ్ తదితరుఉ పాల్గొన్నారు.

## నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

– తృటిలో తప్పిన ప్రమాదం



**సిబెళగల్, డిసెంబర్7, ప్రభాతవార్త:** సిబెళగల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో కోతులు పొట్లాడుకుంటూ రెండు విద్యుత్ స్తంభాలను కిందపడేలా చేశాయి. వివరాల మేరకు బస్టాండ్ ఆవరణంలో ఉన్న రెండు పాత విద్యుత్ స్తంభాల పై కోతులు గుంపులు గుంపులుగా ఎక్కి పొట్లాడుకోవడంతోపాటు వాటిని బలంగా ఊపడంతో ఆ విద్యుత్ స్తంభాలు కిందపడిపోయాయి. ఒక్కసారిగా ఈ స్తంభాలు కిందపడిపోవడంతో విద్యుత్ వైర్లు తగిలి ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి వెంటనే నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. అయితే రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో ఈ ఘటనలో చేసుకోవడం అందరిని భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనలో విద్యుత్ వైర్లు తెగి పాదచారుల పై, వాహనాల పై పడి ఉంటే జరిగే ప్రమాదాన్ని ఊహించలేమని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ముమ్ముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతాం

కోవెలకుంట్ల, డిశంబరు 7,ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునివెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఏపి యన్‌జిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి అన్నారు. శనివారము ఏపి యన్‌జిఒ సంఘం అధ్యక్షులు శివారెడ్డి కోవెలకుంట్లకు రావడము జరిగింది. ఈసందర్భముగా పట్టణంలోని యన్‌జిఒ కార్యాలయంలో అయనను స్థానిక సంఘం అధ్యక్షులు మునిస్వామి, కార్యదర్శి దస్తగిరిలు పూలమాల వేసి శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భముగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అయన దృష్టికి తీసుకుని వెళ్లారు దీనికి స్పందించిన శివారెడ్డి త్వరలోనే ముఖ్యమంత్రిలో మీటింగు ఉందని అపుడు మన సమస్యల సాదనకు తాము కృషిచేస్తామని చెప్పారు.

## ఘనంగా మెగా పేరెంటు టీచర్స్ సమావేశం

కోవెలకుంట్ల,డిశంబరు 7,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మెగా సమావేషము కోవెలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వ, ఉన్నతపాఠశాలల్లో ప్రదానోపాద్యాయులు రాజయ్య, బాలికలపాఠశాల్లో ప్రదానోపాద్యాయులు , అలాగే ఏపి సాంఘిక సంక్షేమ బాలికల గురు పాఠశాలల్లో ప్రిన్సుపల్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో పట్టణ మాజీ సర్పంచు దంపతులు వాసగిరి సాయికృష్ణమూర్తి, వాసగిరి శోబారాణి, ప్రస్తుత ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి, నోడల్ అఫీసరుల్లు ప్రసంగించారు.అలాగే బాలికల పాఠశాల్లో తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గద్దం రామకృష్ణారెడ్డి, సర్పంచు మెట్ల సరళ, వాసగిరి దంపతులు పాల్గొని ప్రసంగించారు.అలాగే ఏపి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల్లో సర్కిల్ ఇస్పెక్టరు హనుమంత నాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డి తహశీలుదారు, ప్రవీన్‌కుమారనెడ్డి, తెలుగు దేశం పార్టి టౌన్ నాయకుడు పెనుగండ రాజశేఖరు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు.

## అక్రమ మద్య బాటిల్స్ స్వాదీనం నిందితుడు అరెస్టు

కోవెలకుంట్ల, డిశంబరు 7,ప్రభాతవార్త

పట్టణంలోని ఓ మద్యం షాపు నుండి అక్రమంగా పల్లెల్లో విక్రయించదానికి తీసుకెళ్లుతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 30బాటిల్సు స్వాదీనము చేసకున్నట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన ఖాదరుభాష అనే వ్యక్తి పట్టణంలో 30మద్యం సీసాలను తీసుకుని వెళ్లి అక్కడ వాటిని అదిక దరకు అమ్ముకోవడానికి వెళ్లుతుండగా రాబడిన సమాచారము మేరకు అతనిని పట్టుకుని అరెస్టు చేసి మద్యం సీసాలను స్వాదీనము చేసుకున్నట్లు యస్ఐ చెప్పారు.

## జాతియ స్థాయికి ఎంపికైన విద్యర్థి

ఎమ్మిగనూరు క్రైం,డిసెంబర్07 ప్రభాతవార్త:

గత నెలలో రాష్ట్రస్థాయిలో నందికొట్కూరులో జరిగిన సెపక్‌తక్రా ఆటలో ఎంతో ప్రతిభ కనపరిచిన జాహ్నవిని ఎంపిక చేయడం జరిగిందని వ్యాయమ ఉపాధ్యయులు తెలిపారు.ఎమ్మిగనూరు గుడ్‌బేస్ పాఠశాల నందు విద్యను అభ్యసిస్తునన విద్యర్థిని జాహన్నవిని ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్, ప్రదాన ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 20నుండి 26 వరకు కేరళలో జరిగే జాతీయ స్థాయిలో ఆడబోతుందని తెలిపారు.

## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ఎమ్మిగనూరు రూరల్,డిసెంబర్07 ప్రభాతవార్త:



ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేల కార్యక్రమాలు శనివారం ఘనంగా పాఠశాల నందు నీర్వహించుకోన్నారు. ఈకార్యక్రామానికి ముఖ్యతిథిగా ఎంపిపి జీ కేశన్న పాల్గొన్నారు. ఈసందర్బంగా తల్లిదండ్రులను ఉద్యేశించి ఎంపిపి మాట్లాడుతూ క్రమశీక్షణతో పిల్లలు ఎదగాలని అలగే వారి అన్ని రంగాల్లలో రాణించేవిధంగా తల్లిదండ్రులు చూసికోవాలని విద్యర్తి దశ నుండె పిల్లల ఎదుగుదల మొదలవుతుందని తల్లిదండ్రులు పిల్లలకు ప్రాణాం పోస్తే ఉపాధ్యాయులు వారి జీవితాలను ఎదుగదలను నేర్పిస్తారాన్నరు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలుసర్పంచ్ పెద్ద మారెప్ప, ప్రధానపొద్యాయులు నరసింహులు, చైర్మన్ దస్తగిరమ్మ, తల్లిదండ్రలు,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి..

**కౌతాళంరూరల్, డిశంబర్07, ప్రభాతవార్త;** క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని, క్రీడల్లో రాణించాలని టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య సూచించారు. ఈ మేరకు శనివారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రతిఒక్క యువకుడు క్రమశిక్షణతో ఆటను పొందాలన్నారు. ఎలాంటి మనస్పర్థలు, గొడవలకు తావు లేకుండా క్రీడల్లో పాల్గొనాలన్నారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో రాణించి గ్రామానికి మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు చిన్నసిద్ధయ్య, కురువ నగేష్, సోమనాథ్, హనుమంతు, మైబు, వెంకటేష్, లక్కే గోవిందు, స్వామి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులు మత్తుకు బానిసలు కావద్దు

**మంత్రాలయం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** ప్రస్తుతం మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు.శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు పదార్థాలైన డ్రగ్స్,గంజాయి,కొకైన్ తదితర మత్తుపదార్థాలకు బానిసలైతే తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు.విధ్యార్థులు ఆండ్రాయిడ్ ఫోన్‌లను వాడకూడదన్నారు.ఆండ్రాయిడ్ ఫోన్‌లకు అలవాటు పడితే చాలా ప్రమాదం ఏర్పడుతుందన్నారు.మత్తు పదార్థాల వలన చాలా కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు.మత్తులో ఉన్న వ్యక్తులు ఏమిచేస్తారో స్పృహకూడా ఉండదన్నారు, కావున విద్యార్థులు తమ జీవితాలను మత్తుకు బలిచేయకుండా ఉన్నతంగా చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు.

## చట్టం అతిక్రమిస్తే కఠిన చర్యలు

క్రిష్ణగిరి,డిసెంబర్7,ప్రభాతవార్త :

ప్రజలు ఎవరైనా చట్టం పరిదిలో మసలుకోవాలని లేదని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వెల్దుర్తి సి.ఐ సురేశకుమార్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిదిలోని కంభాలపాడు,గుడెంపాడు, బాపనదొడ్డి,పెనుమాడ గ్రామాల్లో క్రిష్ణగిరి యస్.ఐ సురేశు సిబ్బందితో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల ప్రజలను పిలిపించి వారికి చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు ,సైబర్‌నేరాలు,వరకట్నవేదింపులు,మరియు ఇతరత్రా నేరాల గురించి వారికి వివరించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే వారికి కఠిన శిక్షలు ఉంటా యన్నారు.అనంతరం పోలింగ్ జరిగే బూతులను వారు పరిశీలించారు.ఈ కార్యమంలో పోలీసు సిబ్బంది,గ్రామప్రజలు పాల్గోన్నారు.

# ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక.. నిర్ణయం

**: మెగా పేరెంట్స్ టీచర్స్‌ల సమ్మేళనం**
**: ఇది మంచి పరిణాయం చరిత్రాత్మకం**
**: పలువురు వక్తల ప్రశంసల వెల్లువ**

**పగిడ్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అందరి ఆమోదయోగ్యమైన నిర్ణయం మెగా పేరెంట్స్ టీచర్స్ సమ్మేళనమనీ పలువురు వక్తల ప్రశంసలు వెల్లువెత్తాయి. శనివారం నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం స్థానిక జెడ్పీపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు అధ్య క్షతన పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిధితులు జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాజీ రాష్ట్రహౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, టిడిపి నాయకులు మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, పూర్వపు విద్యార్థులు పెరుమాల సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రచరిత్రలో పేరెంట్స్,టీచర్స్, పూర్వపు విద్యార్థులు, దాతల పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్ కమిటీ సభ్యుల సమ్మేళనంలో జరగడం ఇది ప్రథమమన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. పాఠశాల ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారనీ, ఎక్కువ సమయం పిల్లలు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఉంటారనీ కావున వారు ఎలా చదువుకుంటున్నారాలేదా అని గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనావుందనీ, ఉపాధ్యాయుల బాధ్యత విద్యార్థులపై ఎంతవుంటుందో అంతకన్నా తల్లిదండ్రులకు ఎక్కువ వుంటుందన్నారు. సెల్ ఫోన్లు చూడం పట్ల విద్యార్థులు చదువుపైన మక్కువ చూపడం లేదనీ కావున సెల్‌ఫోన్లకు దూరంగా తమ పిల్లను ఉంచవలసిన బాధ్యత ఎంతైనావుందనీ తెలిపారు. కార్యక్రమానికి వచ్చి వారి సందేశాలు సలహాలు సూనలు ఇచ్చి విజయవంతం చేసిన పేరె ంట్స్‌కు పూర్వపు విద్యార్థులకు దాతలకు ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ మధు, ఎఎస్ఐ



కృష్ణ, పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ అంకిరాపల్లె నాగరత్నం, వైస్ ఛైర్మెన్ కమిటీ సభ్యులు టిపిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, పల్లె సత్యనారాయణరెడ్డి, రామేశ్వరెడ్డి, సీనియర్ టీచర్ రసీద్‌మియ్యా, రమణారావు, పిడి కృష్ణ, క్రీడాశ్రీ పీతాంబరెడ్డి, తిక్కస్వామి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లిదం డ్రులు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఎంఆర్‌సి నాగ మధునాయుడు వందన సమర్పణ చేశారు.

**అలరించిన విద్యార్థుల సాంస్కృతికి కార్యక్రమాలు :**

మెగా పేరెంట్స్, టీచర్స్ పూర్వపు విద్యార్థుల సమ్మేళనం కా్రక్రమం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాన్కృతిక కార్యక్రమాలు అలచించారు. కోలాటాలు, నాటకాలు, బాహుబలి, క్షత్రపతి ,పరమానందయ్య శిష్యులు హాస్యకథ ఆయట్టుకుండి. ఈ సందర్భంగా పేరెంట్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలందరికి బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యయులు కె.మధుసూధనరావు ప్రజాప్రతినిధుల, ముఖ్యఅతిధుల దాతల చేతులమీదుగా బహుమతులను అందజేయించారు.

# విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరిగే విధంగా ఆట స్థలాలను సంరక్షించుకోవాలి



**కర్నూలు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** విద్యార్థుల్లో క్రీడల పట్ల అసక్తి పెరిగేవిధంగా విశ్వవిద్యాలయాల ప్రాంగణంలో ఆటస్థలా లను సంరక్షించుకోవాలని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టికే నాయక్ పిలుపునిచ్చారు. వర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో వర్శిటి ఆట స్థలంలో శనివార ం నిర్వహించిన పచ్చదనం పరిశు భ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వర్శిటి ప్రాంగణంలో అందుబాటులో ఉన్న సువిశాలమైన స్థలాలను సరైన రీతిలో నిర్వహించుకుంటే మంచి క్రీడాకారులు తయారవుతారన్నారు. వర్శిటిలో పరిశుభ్రతను పెంపొందించడానికి విద్యార్థులంతా కృషిచేయాలన్నారు. క్రమం తప్పకుండా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్న వర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగాన్ని రిజిష్టార్ డా.వినయ్‌కుమార్ నాయుడు అభినందించారు. పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విరివిగా పాల్గొనాల్సి ందిగా వర్శిటి ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.పి నాగారాజు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రొగ్రామ్ అఫీసర్లు, డా.వెంకటరత్న, డా.విజయుడు, డా.నాగచంద్రుడు అధ్యాపకులు తదితరులు పాల్గొ న్నారు.

# విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఆత్మీయ సమ్మేళన

**:- విద్యతో పాటు క్రమశిక్షణ,సంస్కారం కూడా అవసరం**

హొళగుంద,డిసెంబరు 7,ప్రభాతవార్త

విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఆత్మీయ సమే ్మళన ముఖ్య లక్ష్యమని టిడిపి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూరిబా పాఠశాలలో జరిగిన విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాటర్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాల మేరకు మండలంలో విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల కర్తవ్యం అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ,సంస్కారం కూడా అవసరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశానికి విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారని విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నజీర్ అహ్మద్,ఎంపిపి తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీవుల్లా,హెచ్ రాజా పంపన్నగౌడ్,విద్యాకమిటీ చైర్మన్ ద్వారకానాథ్,అబ్దుల్ సుభాన్,అబ్దుల్ రహిమాన్,దిడ్డి వెంకటేష్,పంపాపతి,మోయిన్,జనసేన నాయకులు అశోక్,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏమి మోడల్‌స్కూల్‌లో మేగా పేరెంట్స్‌టీచర్స్ సమ్మేళనం

**- ప్రిన్సి పాల్ సుజన**



**పగిడ్యాల, డిశంబరు 7, ప్రభాతవార్త :** పగిడ్యాల ఏమి మోడల్‌స్కూల్‌లో మెగా పేరెంట్స్ టీచర్స్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిదినం పాఠశాలకు పంపాలన్నారు. వారి ఆరోగ్యం ఇంటివద్ద చదివించాలనీ మొబైల్ ఇవ్వడం అందమంచిదికాదన్నారు. ఇంటివద్ద పిల్లను చదివించి తల్లిదండ్రులు విద్యాభికి కృషిచేయాలనీ ఫిలుపు నిచ్చారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న జెడ్పీటిసి పుల్యాద దివ్య, సర్పంచ్ శేషన్న, దాతలు పల్లె సత్యనారాయణరెడ్డి, దామోదరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, భూషిగౌడు కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వపు విద్యార్థులు పగడం పాల్, గుంపుల అరుణ్‌కుమార్,దివ్యస్వరూప, నవ్యకళ, సి.వెంకటేశ్వరి, బిందుభావన, భానుప్రకాష్, ఎస్.గోపి ఐఐటి బీహార్ రాష్ట్రంలో విద్యను అభ్యషిస్తున్నట్లు గుర్తించి వారి తల్లిదండ్రులకు మెమెంటోలను అతిధుల చేతులమీదుగా ప్రిన్సిపాల్ సుజన అందించారు. క్రమశిణలో ఎపిమోడల్‌స్కూల్ మారుపేరుగా నిలవడంతోపాటు మంచిఫలితాలు సాధనలో ముందుంటుందనీ ప్రశంసించారు. పేరెంట్స్ ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భగా విద్యార్థులు సాంస్కృతికి కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎస్‌టి రిజర్వేషన్ కోసం గలం విప్పండి

**ఆదోని,డిసెంబరు 7,ప్రభాతవార్త**

వాల్మీకులను గిరిజన ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ గళం విప్పాలని ఏపి విబిఎస్ ఆదోని అధ్యక్షుడు వీరేష్ అన్నారు. శనివారం ఆయన వినతిపత్రం అందించి మాట్లాడుతూ ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు శాసనమండలిలో తనవంతు కృషి చేయాలన్నారు. అందుకు స్పందించిన ఆయన తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీరారెడ్డి,వీరాంజి,వాల్మీకి పెద్దలు రాజు,ముని,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడిపిల్లల బంగారు భవిష్యత్తు కోసమే ఆత్మీయ సమావేశాలు



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** బడి పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిసు ్తందని హెచ్ఎం శోభారాణి అన్నారు. కర్నూలు మండలం దినె ్న దేవరపాడులో అంబేద్కర్‌నగర్ ఎంపిపి స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రలతో ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ప్రభుదాసు తల్లిదండ్రులతో పాఠశాల అభివృద్ధి కోసం కృషిచేస్తామని ప్రమాణం చేయించారు. విద్యార్థులకు పలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు చర్చించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలకు తల్లిదండ్రులు చేయూత నిచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం శోభారాణితోపాటు నాగేశ్వర్‌రెడ్డి, నాగన్న, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**- జెడ్పీటిసి పుల్యాల దివ్య**



**పగిడ్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త :** విద్యార్థినీలు బాగా చదువకుని ఉన్నతస్థాయి ఎదగాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలో శనివారం ప్రిన్సిపాల్ వెంకట రమణమ్మ అధ్యక్షతన మెగా పేరెంట్స్, టీచర్స్ సమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుకుంటే మంచి భవిషత్తు వుంటుందన్నారు. ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మాటాడుతూ ఈ పాఠశాలలో చదివినవారు ఉద్యోగాల్లో స్థిరపడ్డారనీ వారిని సూ ర్తిగా తీసుకుని మీరు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నతస్థాయి ఎదగాలన్నారు. మీ తల్లిదండ్రుల కన్నా మీరు ఒక స్థాయిలో వుంటే సంతోషించేది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలేఅనీ అన్నారు. ఈపాఠశాలలో చదివి ఉద్యోగాలు చేస్తున్న స్వర్ణలత, కిరణ్‌జ్యోతి, సునీత లు మంచి మార్కులు సాధించిన విద్యార్థినీలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ పాఠశాలలోచదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయినీల క్రమశిక్షణ, వారి విద్యాబోధనవల్లే ఈ స్థాయిలో ఉన్నామనీ వారిని మరిచిపోలేమనీ ఈపాఠశాలలో తిరికిఆడుగున్నా జ్ఞాపకాలు జీవితంలో మరిచిపోలేమనీ తెలిపారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ శేషన్న, పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ పిఎస్ లక్ష్మినారాయణమ్మ పేరెంట్స్, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# వైభవంగా భగవద్గీత కంఠస్థ పోటీలు



**కర్నూలు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా శివారులోని పుల్లారెడ్డి నగర్‌లోని విజ్ఞా ్ఞన పీఠంలో శనివారం విశ్వహిందూత పరిషత్ అధ్వర్యంలో నగరంలోని 30 పాఠశాలలకు చెందిన 900 మంది విద్యారు ్థలతో గీతా జయంతి సందర ్భంగా సామూహిక భగవద్గీత గానం జరిగింది. శ్రీమద్ భగవద్గీతను మించిన గొప్ప మానసికశా స్త్రం ఎక్కడ ఉండదన్నారు. ఏవరైతే తమ మనసును నిగ్రహించుకుంటారో వారికి మనసుమిత్రుడుగా ఉంటుంది. నియంత్రిచలేదని మనసు శత్రువు అవుతుందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి అన్నారు. శ్రీమద్ భగవద్గీత ఉపనిశుల సారమని విజ్ఞానపీఠం అధ్యక్షులు డా.రామకృష్ణయ్య తెలిపారు. సభాధ్యక్షులుగా మాణిక్యరెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వివిద పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు తరగతి వారిగా భగవద్గీత లోని 10వ అధ్యాయం శ్రీవిబూతి యోగంలు కంఠస్థపోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మద్దిలేటి, ఈపూరి నాగరాజు, జంపాల రాధిక, చంద్రమోహన్, మాదవస్వామి రామిరెడ్డి, నాగేశ్వర్‌రెడి ్డ, శ్రీనివాసులు, రణధీర్‌రెడ్డి, స్వర్ణలత, రేణుక, సుదర్శన్‌రావు, సోమయ్య, వంశీరాఘవరాజశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు

**మంత్రాలయం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:**

మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేరెంట్ ్స,టీచర్ ్సమెగా సమావేశాలు శనివారం ఘనంగా జరిగాయి.మాధవరం గ్రామంలోని పాఠశాలల్లో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు తమ విలువైన సందేశాన్ని ఇచ్చారు.అదేవిధంగా రచ్చుమర్రి,మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్ళి, వగరూరు, బూదూరు, సూగూరు, చిలకలడోణ, కల్లుదేవకుంట, మంత్రాలయం ,చెట్నహళ్ళి గ్రామాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# జొన్నగిరిలో ఘనంగా పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమావేశం

**తుగ్గలి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎస్‌సి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర,విద్యాకమిటీ ఛైర్మన్ రవి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద,విద్యాకమిటీ చైర్మన్ ఆంజనేయుల ఆధ్వర్యంలో ఘనంగా పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి ఎర్రనాగప్ప,సర్పంచ్ ఓబులేసు,జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్,టిడిపి నాయకులు బాలన్న,వెంకటస్వామి,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం తమ పిల్లల పురోగతిని చర్చించడానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులను కలవడానికి ఒక అద్భుతమైన అవకాశం అని, ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తారన్నారు. దీంతో ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి నివేదికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మయ్య,ఓబులేసు, ఆంజనేయులు,జయచంద్ర,ఎస్‌సి కాలనీ పాఠశాలలో వైసిపి నాయకులు గుంత రఘు,సుంకప్ప, మురళి,హాస్టల్ వార్డెన్ రమేష్,జియో మైన్స్ ప్రాజెక్టు డైరెక్టర్ మానస్,రంజన్,విశ్వన్,జియో మైన్స్ ప్రాజెక్టు పబ్లిక్ రిలేషన్ రామ్మోహన్‌రెడ్డి,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోలాహాలంగా మెగా పేరెంట్స్ సమావేశం



**నందికొట్కూరు,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం శనివారం ప్రభుత్వ పాఠశాలలలో కోలాహాలంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కోట), మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో జరిగింది. చిన్నారులు తల్లిదండ్రు లకు, అథిదులకు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరయిన డిఆర్‌డిఏ పీడి మాట్లాడుతు విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రులది కీలక పాత్ర అని, విద్యార్థినీ విద్యార్థులు మత్తు పదార్థాలకు, సెల్‌ఫోన్లకు,బానిసలు కాకుండా చదువు నందు దృష్టిపెట్టి భవిషత్తును బంగారు బాట వేసుకోవాలని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. వారికి భోజన ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సలీంబాష, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పంటకాలువలో పడి వ్యక్తి మృతి

**పగిడ్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పగిడ్యాలలో పొలం కావలికి వెళ్లిన వ్యక్తి ప్రమావశాత్తు పంట కాలువలో పడి మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం సచివాలయం సమీపంలో ఉన్న పంటకాలువలోపడి బక్కన్న (65) మృతి చెందాడు. స్థానిక రైతు బాబురెడ్డి పొలం కావలికి కుదరాడు. శుక్రవారం మధ్యాహ్నం పొలం కావలికి వెళ్లి సాయంత్రం వరకు బక్కన్న ఇంటికి తిరిగిరాలేదు దీంతో అనుమానంతో కుటుంబసభ్యులు.సాయంత్రం పొలాల్లో బావుల్లో 20మంది గాలించినా ఆచూకి లభించలేదు.శనివారం మధ్యాహ్నం దావీదు, చంద్రమౌళి రోడ్డు వెంట వెళ్ళుతున్న నేపథ్యంలో పంటకాలువ వద్ద ఒక నీళ్లుతాగే బాటిల్ పడివుంది. అదిచూసిన వీరు పంటకాలవవైపు చూడటంతో బక్కన్న శవం కనిపించడంతో కాలనీవాసులకు సమాచారం అందించారు. పంటకాలువలోకొద్దిపాటి నీళ్లలోపడి బక్కన్న మృతిచెందిన సంఘటన కాలనీవాసులను కలిచివేసింది. బక్కన్న భౌతికకాయాన్ని ఇంటికి తరలించారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**- టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్‌పిటిసి వరలక్ష్మి**



**తుగ్గలి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్స్, టీచర్స్‌ల ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్‌పిటిసి వరలక్ష్మిలు అన్నారు. శనివారం తుగ్గలి హైస్కూల్‌లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు ఆధ్వర్యంలో పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తుగ్గలి నాగేంద్ర దంపతులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ పిల్లల జీవితాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇద్దరు కలిసి మంచి నిర్ణయాలు తీసుకుంటే పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించవచ్చునని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రైవేట్ స్కూళ్లకు ఏ మాత్రం తీసిపోని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారన్నారు. ఆ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రంగస్వామి,తహశీల్దార్ రమాదేవి,ఎంపిడిఓ విశ్వమోహన్, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్,ఎంపిటిసి రాజు,కోఆప్షన్ మెంబర్ చాంద్‌భాషా,మాజీ సర్పంచ్ రామాంజనేయులు,మైనార్టీ నాయకుడు అల్లాబకాష్,హయత్ భాష, ఉపాధ్యాయులు సుధాకర్,వ్యాయామ ఉపాధ్యాయుడు సంధ్యా నాయక్‌తో పాటు మరింతమంది ఊధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సూపరింటెండెంట్ చంద్రమోహన్

**పత్తికొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త**



పత్తికొండ సబ్‌జైలులో ఇంచార్జ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రమోహన్ బదిలీ అయ్యారు. సబ్‌జైలులో ఇంచార్జ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన చంద్రమోహన్ బదిలీపై అనంతపురం జిల్లా రెడ్డిపల్లె సబ్‌జైలుకు బదిలీపై వెళుతున్నట్లు తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఇంచార్ ్జ సూపరింటెండెంట్ చంద్రమోహన్‌ను సబ్‌జైలు జైలర్ నజీర్ అహ్మద్,డాక్టర్ వెంకటేశ్వర్లు,సిబ్బంది శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది జి వెంకటయ్య, సుధాకర్, సిరాజ్ భాషా,రాజశేఖర్,సోమశేఖర్,దస్తగిరి,దాదాపీరా,రహిమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టండి...

**- ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి**



**గడివేముల, డిశంబర్07, ప్రభాతవార్త;** పిల్లల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలని, వారి నడవడికలను పరిశీలిస్తూ ఉండాలని, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన ఈ సమావేశానికి గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ వాసుదేవగుప్త, రిటైర్డ్ ఎంఈఓ విమల వసుంధరదేవి, జిందాల్ సీఎస్ఆర్ మేనేజర్ రవికుమార్, కస్తూర్బా బాలికల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా తహసీల్దార్ వెంకటరమణ, ఎంఈఓ సునీత, మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు చెందిన తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ లింగమయ్య, టీడీపీ నాయకులు నరేంద్రరెడ్డి, మైనార్టీ నాయకులు ఫరూక్, పాఠశాల హెచ్ఎం విక్టర్ ఇమ్మానియేల్, ఉపాధ్యాయుడు భుజంగరావు, ఉపాధ్యాయులు నాగన్న, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్**

**తుగ్గలి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న ఆధునిక సైబర్ నేరాల పట్ల ప్రజలు చాకచక్యంగా వ్యవహరిస్తూ అప్రమత ్తంగా ఉండాలని జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్ సూచించారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఎస్ఐ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జయశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని అన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం చేస్తారన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని ఇదొక రకమైన మోసమని దీని పట్ల ప్రజలెవరు భయపడాల్సి న అవసరం లేదన్నారు. కొరియర్ పేరుతో బెదిరింపు కాల్స్ చేసి భయపెడతారని అన్నారు. స్టాక్ మార్కెట్ నకిలీ వెబ్‌సైట్ యాప్ క్రియేట్ చేసి అందులో పెట్టుబడి పెట్టమని ఆశ చూపుతారని అన్నారు. ఆన్‌లైన్ జాబ్స్ వర్క్ ఫ్రం హోం అని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి చేస్తారని,ట్రస్క్ బెస్ట్ ఫ్రాడ్స్‌లో వీడియోలు షేర్ చేయడం రివ్యూలు ఇవ్వడం ద్వారా డబ్బులు సంపాదించవచ్చునని ఆశ చూపి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి ఎవ్వరు నమ్మవద్దని తెలియని లింక్స్ క్లిక్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివతో పాటు పలువురు టీచర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# విద్యతోనే సామాజిక పురోగతి సాధ్యం..!

**ఆలూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త**



విద్యతోనే సామాజిక పురోగతి సాధ్యమని, పాఠశాలలు సంస్కార కేంద్రాలుగా మారాలని పూర్వ విద్యార్థి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మొలగవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాఠశాలకు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పూర్వ విద్యార్థి,ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ మానవ వనరులను సానపట్టి జాతికి ఉపయుక్తకరంగా తీర్చిదిద్దడంలో విద్య ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. ఉపాధి మార్గాలకే విద్య పరిమితం కారాదని దేశభక్తి,సేవాభావం,సామాజిక భాధ్యత పట్ల స్పృహ కలిగించడం విద్య ఉద్దేశం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి విజయభాస్కర్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సురేష్,ఉపాధ్యాయులు బహుమతులు అందచేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.

# ఆటపాటలతో అలరించిన విద్యార్థులు..

**పెద్దకడుబూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త**

పెద్దకడుబూరు మండలంలో ఆయా పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పిల్లల తల్లిదండ్రులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామపెద్దలు హాజరయ్యారు. మండల పరిధిలో చిన్నకడుబూరు, కంబదహాల్, పెద్దకడుబూరు,నౌలకల్,హెచ్ మురవని,గవిగట్టు,పీకలబెట్ట,బసలదొడ్డి,హనుమాపురం తదితర గ్రామాల్లో మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల కోలాహలం,నృత్యాలతో అలరించారు. పేరెంట్స్ సైతం ఆటపాటల్లో పాల్గొన్నారు. దీంతో ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీవిద్య,తహశీల్దార్ శ్రీనాథ్, ఎంపిడిఓ జయరాముడు,ఎంఈఓ రామ్మూర్తి,ఆయా గ్రామాల టిడిపి ,వైసిపి ముఖ్య నాయకులు ,విద్యాకమిటీ చైర్మన్లు,ఆయా పాఠశాలల హెచ్ఎంలు,అధిక సంఖ్యలో పేరెంట్స్ పాల్గొన్నారు.

# డిసెంబరు 6ను ఫాసిస్టు వ్యతిరేక దినంగా నిర్వహించిన ఎస్‌డిపిఐ

**హొళగుంద,డిసెంబరు 7,ప్రభాతవార్త :** ఎస్‌డిపిఐ పార్టీ డిసెంబరు 6ను ఫాసిస్టు వ్యతిరేక దినంగా నిర్వహించారు. స్థానిక ఈబిసి కాలనీ నందు ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు ఎఫ్ హమీద్ మాట్లాడుతూ 1992 డిసెంబరు 6న హిందుత్వ భావాజలానికి అనుకూలమైన ఆర్ఎస్ఎస్,బిజెపిల నేతృత్వంలో పనిచేసే కరసేవకులు,కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ బాబ్రీ మసీదును కూల్చివేశారన్నారు. ఈ ఘటన మతసామర్యాన్ని తీవ్రం దెబ్బతీసి భారత చరిత్రలో చీకటిదినంగా నిలిచిందన్నారు. ఆర్ఎస్ఎస్,విశ్వహిందూ పరిషత్, అనుబంధ సంస్థలు,హిందూ,ముస్లిం సామాజిక విభజనకు దారితీసే విధంగా ఉద్యమాన్ని ప్రేరేపించాయన్నారు. ఈ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా తమ ఘర్షణలు చోటు చేసుకుని వేలాది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. డిసెంబరు 6ను ఫాసిస్టు వ్యతిరేక దినంగా నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు,1991 వర్షిప్ యాక్ట్‌ను పరిరక్షించాలని ఎస్‌డిపిఐ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సుభాన్,ఉపాధ్యక్షులు కె అబ్దుల్ రహిమాన్,కార్యదర్శి సలాం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసం అందరు కృషి చేయాలి

**- తహాశీల్దార్ రమేష్,సిఐ జయన్న**

**పత్తికొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** పిల్లల భవిష్యత్తు కోసం అందరు కృషి చేయాలని తహాశీల్దార్ రమేష్,సిఐ జయన్న, ఎంపిపి నారాయణదాసు, కస్తూరిబా ప్రిన్సిపల్ శబీనా, ఎంపిడిఓ సువర్ణలత,గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ సువర్ణ,బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌లు అన్నారు. శనివారం మెగా పేరెంట్స్‌డేను పట్టణంలోని కస్తూరిబా, గురుకుల బాలికల,బాలుర పాఠశాలల్లో పేరెంట్స్ ,టీచర్స్‌తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారి భవిష్యత్తు అంధకారంగా ఉంటుందన్నారు. చిన్నపిల్లలను పొలం,వలసలకు తీసుకెళ్లకుండ చదువు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR JUDGE: RANGA REDDY DISTRICT
AT: L.B. NAGAR
O.S. No. 1054 of 2019

Between:
'M/s. Mahesh Fats & Oil Limited' ...Plaintiff
AND
M/s. Shree Maruthi Traders & others ...Defendants

To,
Mr. Hemendra Kumar C. Shah
Prop: Amrit & Company, Having office at: 1st Floor, Prabhakar Talkies Road, Adoni, 518302, Kurnool District, A.P

NOTICE

Please take notice that the above named Plaintiff have filed the above suit for recovery of money, against you and three others and you are the Defendant No. 4 in the above case and the same is posted on 20-12-2024. You are required to appear before the above said Hon-'ble court either in person or through Advocate on 20-12-2024 at 10.30 A.M. failing which you will be set ex-parte and the matter will be decided on the material available.

By the Order of the Court
Pawan Kumar Agarwal
Advocate
1105, 11th Floor,
Smt. DURGA AGARWAL RAGHAV RATNA TOWERS, KUSHAAL AGARWAL CHIRAG ALI LANE, ABIDS, HYDERABAD-01.
Phone: 9246530236
Counsel for the Petitioners

# నిల్చిన పల్లె బస్సుల.. సౌకర్యాలు

**- పట్టించుకోని ఆర్టీసి అధికారులు - ఇబ్బందుల్లో విద్యార్థులు,ప్రజలు**



**కోడుమూరు,డిసెంబర్ 7, ప్రభాతవార్త :** రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి పల్లెబస్సుల బస్సు సౌకర్యాలను కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణ సంస్థ పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆచరణలో ఆ సంస్థ ప్రజలకు బస్సు సౌకర్యాలను కల్పించడంలో ఘోరంగా విఫలమైందన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇందుకు ఉదాహరణగా కోడుమూరు నుంచి పులకుర్తి గ్రామానికి ఎంతో కాలం నుంచి బస్సు సౌకర్యాలు ఉండేవి. అయితే ఈ బస్సు సర్వీస్సును గత రెండేళ్ల నుంచి అర్ధాంతరంగా బస్సు సౌకర్యాలను నిల్పివేయడంతో అప్పటి నుంచి ఇటు ప్రజలకు, అటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. నిలిపి వేసిన బస్సు సౌకర్యాలను తిరిగి పున:రుద్దరించాలని కోరుతూ పులకుర్తి గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు శ్రీనాథరెడ్డి, నాగేష్ నాయుడు, కల్లపారి, పులకుర్తి గ్రామ సర్పంచులు పలుమార్లు ఆర్టీసి అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు బస్సు రాక పోకలు లేక పోవడంతో పడుతున్న పాట్లు అన్ని ఇన్నీ కావు. తమ గ్రామాలకు అనువైన రహదారి మార్గాలు ఉన్నప్పటికీ ఆర్టీసి అధికారులు బస్సు సౌకర్యాలను నిల్పి వేశారని ఆరోపించారు. గతంలో కోడుమూరు నుంచి కల్లపారి, పులకుర్తి గ్రామంతో పాటు మెరుగుదొడ్డి, బురాన్‌దొడ్డి, సి.బెళగల్ గ్రామాల వరకు కూడా బస్సు సౌకర్యాలను కల్పించిన రోజులు ఉన్నాయని ప్రజలు తెలుపుతున్నారు. కోడుమూరులో ఉదయం 5.00 గంటలకు పులకుర్తి గ్రామానికి బస్సు సౌకర్యాలు ఉండేవని, ఈ బస్సు రాకతో తమకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవన్నారు. నేడు ఆ బస్సు సౌకర్యాలను నిల్పివేయడంతో తమకు ఇబ్బందులు తీవ్రమయ్యావన్నారు. తమ గ్రామాలకు బస్సు రాక పోక లను తిరిగి ప్రారంభించాలని కోడుమూరు మండల పరిష్ కార్యాలయంలో ప్రతి మూడు నెలలకొక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. బస్సు సౌకర్యాలు లేక పోవడంతో తామంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఆటోలల్లో ప్రయాణాలు చేయాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులను గుర్తించి వెంటనే కోడుమూరు నుంచి పులకుర్తి గ్రామానికి నిల్పివేసిన బస్సు సౌకర్యాలను తిరిగి ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**పల్లె బసు ్సలకు నోచుకోని గ్రామాలు :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో ఎర్ర బస్సులకు నోచుకోని గ్రామాలు ఉండడం గమనార్హం. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాలు అనేవి కేవలం ప్రకటనలకే పరిమితం కావడం తప్ప ఆచరణలో ఎర్ర బస్సులు నెరగని గ్రామాలు నేటికీ ఉన్నాయంటే పాలక ప్రభుత్వాలు పనితీరు ఎలా ఉన్నాయనడానికి ఇవే నిలువటాద్దాలని చెప్పుకోవచ్చు. కోడుమూరు నుంచి గూడూరు గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యాలు ఉండేవి. అంతేగాక మండలంలోని ముడుముల గుర్తి, క్రిష్ణాపురం, చిల్లబండ, ఎర్రదొడ్డి, అనుగొండ గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యాలు ఉండేవి. నేడు ఈ బస్సుల రాక పోకలు నిల్పి పోయి దశాబ్ద కాలం కావస్తున్నా వీటికి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఈర్శడించుకుంటున్నారు. తమ గ్రామాలకు అభివృద్ధికి నోచుకోక పోయినా కనీసం బస్సు సౌకర్యాలైన కల్పించాలని అనేక సార్లు పాలకుల దృష్టికి తీసుకుపోయిన సందర్భాలు ఉన్నా వాటి గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో ఇక్కడి ప్రజలకు తిరిగి బస్సు సౌకర్యాలు కల్పిస్తారనే నమ్మకాలు కూడా సన్నిగిల్లి పోయ్యాయి.

# కంబదహాల్‌లో.. 'మెగా పేరెంట్స్'కు అవమానం..!

**- ఉపాధ్యాయులకు భక్ష భోజనం..**
**పిల్లల తల్లిదండ్రులకు సాంబారు అన్నం..**
**- భోజనం చేయకుండ వెళ్లిపోయిన సర్పంచ్**



**పెద్దకడుబూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త**
ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలసి సంయుక్తంగా విద్యార్థుల చదువులపై చర్చించి ఆటపాటలతో అలరించి మధ్యాహ్నం ఉపాధ్యాయులు, పేరెంట్స్ కలిసి భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా అందుకు భిన్నంగా మండల పరిధిలోని కంబదహాల్ ప్రభుత్వ పాఠశాలలో భోజనం సమయంలో పిల్లల తల్లిదండ్రులకు సాంబారు అన్నం పెట్టి ఉపాధ్యాయులు మాత్రం భక్ష భోజనం చేయడంతో మెగా పేరెంట్స్ డే రోజు కూడా ఉపాధ్యాయులు ఇలా చేయడం ఏమాత్రం బాగోలేదని కొంతమంది పేరెంట్స్, గ్రామస్తులు మండిపడ్డారు. పేరెంట్స్ భోజనం చేసే సమయంలో ఫోటోల కోసం హెచ్ఎం, కొంతమంది ఉపాధ్యాయులు వారి దగ్గర కూర్చొని భోజనం చేస్తున్నట్లు ఫోటోలు తీయించుకుని వెళ్లిపోవడం చూసి అక్కడున్న వారు అవాక్కయ్యారు. పేరెంట్స్ వెళ్లిన తర్వాత ప్రత్యేకంగా ఉపాధ్యాయులు భోజనం చేయడం ఏమిటని ఇది వివక్ష కాదా..అని పలువురు పేరెంట్స్ ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్ కూడా భోజనం చేయకుండ వెళ్లిపోవడం కొసమెరుపు. అంతకుముందు విద్యాకమిటీ చైర్మన్ రామాంజిని మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్య అందడం లేదని విద్యార్థులు చదువులో బాగా వెనుకబడ్డారని దీనిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కోరారు. పేరెంట్స్ అంజి మాట్లాడుతూ చందాలు వేసుకుని పిల్లల కోసం వాలంటీర్లను నియమించుకుందామని తెలిపారు. దీనిపై ఏకాభిప్రాయం కుదరకుండానే సమావేశం ముగించారు. సమావేశానికి వచ్చిన పేరెంట్స్‌కు ఉపాధ్యాయులు మొక్కలు ఇచ్చి పంపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దస్తగిరి, టిడిపి నాయకులు మునెప్ప, మధు, రవి, హనుమన్న, నరసప్ప, అధిక సంఖ్యలో పేరెంట్స్ పాల్గొన్నారు.

# కేసులను మధ్యవర్థిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి

**- సివిల్ జడ్జి రాధరాణి**



**ఎమ్మిగనూరు క్రైం,డిసెంబర్07 ప్రభాతవార్త:**
కేసులను మధ్యవర్థిత్వం ద్వారా పరిష్యరించుకవాలని సీనియర్ డివిజన్ జడ్జి రాధా రాణి పిలుపునిచ్చారు, శనివారం ఎమ్మిగనూరు కోర్టులో అవగహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది, ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ భవిష్యత్ వ్యాజ్యాలను నియంత్రించడంలో మధ్యవర్థిత్వం యొక్క ప్రాముఖ్యత ఎంతో ముఖ్యంన్నారు. సాద్యమైనంత వరకు ఉత్తమమైన పరిష్కారాలను అందించడానికి దాని సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుందిన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభం

**నంద్యాల, డిశంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర భవిషత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభము అవుతాయనిఅలాంటి చదువు ప్రాముఖ్య తను గుర్తించి రాష్ర్టక విద్యాబివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రతే చవతో చర్యలు తీసుకుంటుందని రా ష్ట్ర న్యాయ .ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి పరూక్ అన్నారు. నంద్యాల పట్టణం గుర్రాల పేట నందు ఉన్న కాదర్ బాద్ నరసింగరావుస్మారక పురపాలకు ఉనక్నత పాఠశాల్లో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో మంత్రి ఫరూక్ పాల్గొన్నారు. సమావేషంలో పాల్గొనేందుకు వచ్చిన వరూక్‌కు హర్షద్వానాల మ విద్యార్థులు ఘన స్వాగతము కరచాలణం ఇచ్చేచందుకు విద్యార్థినీ విద్యార్థులు పోటీ పడ్డారు. తల్లిదండ్రుకు నమస్కరిస్తూ విద్యార్థులకు అబివాదము చేశారు. అనంతరము మందుకుగా తల్లిదండ్రులచేత ప్రతిజ్ఞన చేయించారు. అటు తర్వాత




పాటశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు సమావేషములో మంత్రి మాట్లా డుతూ చదవుకు అనేది ప్రతి ఒక్కరి జీవితములో ముఖ్యమైన అవసరమని అలాంటి విద్యాను పూర్తి స్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్‌నంగా అందించడమే లక్ష్యమని సియం చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేఉక చర్యలు తీసుకుందని అయన తెలిపారు. మారుతునక్న కాలానికి అనుగుణంగా మనందరము కూడా మారాలని అడపిల్లలను తక్కువ చేసిచూసే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. అడపిల ్లలు జీదవితములో ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొకుని నేర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకునెలా అద్యాపకులు తల్లిదండ్రులు తీర్చిద్దిద్దుతూ వారిని ప్రోత్సహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ వద్దు బ్రో-జిల్లా యస్‌పిజిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్‌రాణా మాట్లాడుతూ అంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ర్ట ంగా మార్చడమే లక్ష్యంగా మేము ముందుకు వెళ్లుతున్నామని అందుకు అందరూ సహకరించాలని యస్‌పి కోరారు. అదే విదముగా మత్తు వలన ఏదీ చెడు ఏది మంచి తెలుసుకునే సిచువేషన్‌లో ఉండలేరని మత్తు వ్యస్నము వల్ల ఎవరైనా మంచి చెప్పిన వారి మీదనే తిరగబడే అవకావాలు ఎక్కువగా ఉన్నాయని మత్తు వలరన

# కరెంటు బిల్లు కట్టనందుకు పవర్ కట్

**నంద్యాల, డిశంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**
మున్సుపాల్టిలో నిత్యము లక్షల్లో లావీదేవీలు జరుగుతుంటాయి అలాగే ప్రభుత్వం నుండి కోట్లల్లో నిదులు కూడా మంజారు అవుతుంటాయి కాని కరెంటు బిల్లు కట్టనందుకు ఏకంగా పార్కుకు పవర్ కట్ చేశారంటేఆ మున్సుపాల్టి పాలన ఎలా ఉందో ఇట్టే అర్థము అవుతుంది. అది ఏక్కడో కాదండి మన జిల్లా కేంద్రమైన నంద్యాల మునుప్సపాల్టినే నంద్యాలలో మున్సుపల్ పార్కు పట్టన నడిబోడ్డున ఉంది. ఇక్కడకు ఉదయం సాయంత్రము వందల సంఖ్యంలో వస్తుంటారు. ఉన్నట్లుండి పార్కుకు పవర్ కట్ చేస్తే అక్కడకు వచ్చిన వారి స్థితి ఎలా ఉంటుందో అర్థము అవుతుంది. విద్యుత్ శాఖ వారి పని వారు చేశారు అందులో ఎలాంటి పొర పాటు లేదు. నంద్యాల మున్సుపాల్టి అంటే ఎంత హీన స్థితికి చేరిందో అనడానికి విద్యుత్ బకాయినే నిదర్శనము, అసలు ఎన్ని లక్షలు అప్పు లేక పోతే తప్ప కట్ కాదు మరి ఎంత ఎందో అ దేవుడికే ఎరుక చూద్దాం ఎంత చూపిస్తారో వీరు ఎన్ని మాసాల నుండి చెల్లించ లేదో ?వేచి చూడాలి మరీ?

# అమ్మలారా మీకు దండం పెడుతా పిల్లల్ని సుగ్గికి కాదు బడికి పంపండి..

**- సమావేశంలో మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..**



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త**
అమ్మలారా మీ పిల్లల్ని సుగ్గికి తీసుకెళ్లకండి మీకు దండం పెడుతా బడికి పంపించి చదివించండి అంటూ మంత్రాలయం కూటమి ఇంచార్జీరాఘవేంద్రరెడ్డి అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిపిన మెగా పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమావేశంలో భాగంగా శనివారంకోసిగిలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, మండలంలోని పలు పాఠశాలల్లోని కార్యక్రమాలకు రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా పల్లెపాడు గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్‌లో జరిగిన ఈ ఆత్మీయ సమ్మెళనంలో రాఘవేంద్రరెడ్డి హాజరై మాట్లాడుతూతల్లిదండ్రులు తమ పిల్లల్ని బడికి పంపకుండా తమ వెంట సుగ్గికి తీసుకెళ్తున్నారని దీంతో పాఠశాలలో ్ల విద్యార్థుల శాతం పడిపోతుందన్నారు.. చదువుకునే వయసులో ఇలా వేరే ప్రాంతాలకు సుగ్గికి తీసుకెళ్లడంతో వారి బంగారు భవిష్యత్తు నుగ్గిపాలవుతుందన్నారు...ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టికాహారంతో పాటు పుస్తకాలు, బట్టలు, ఇతర సదుపాయాలుకల్పించడం జరుగుతుందని, ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆకాంక్షను పిల్లల్లో కలిగించాలన్నారు..అలాగే పాఠశాలకు సంబందించి విద్యార్థి హోలీస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు పత్రాలను అందించారు..ఈ సమావేశాలను జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంలు ఖలీల్ అహ్మద్, నాగేశ్వరీ, ఖాదర్‌బాష, షాబానా ఆజ్మీ, సమీరారెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయసమ్మెళన నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ నిత్యానందరాజు, ఇంచార్జీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో మొయినుద్దీన్, నాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, తోవి రామకృష్ణ, మాజీ జెడ్‌పిటీసీ జక్కనగేని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, తాయన్న, హోలగుందకోసిగయ్య, ఆయా పాఠశాలల చైర్మన్‌లు, తదితరులు పాల్గొన్నారు..

# డోన్‌కు కేంద్రీయ విద్యాలయం మంజూరు

**: ఏటా జిల్లా నుండి 960మంది కి సెం ట్రల్ సిలబస్ విద్య**

**నంద్యాల, డిశంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసిందని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి చెప్పారు. శనివారము అమె డిల్లీ నుండి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మానవరుల అబివృద్ధి శాఖ పర్యవేక్షణలో నిర్వహించ నున్న ఈ కేంద్రీయ విద్యాలయంలో సిబియస్‌ఈ సిలబస్‌ను బోదిస్తారని శబరి వివరించారు. విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 50శాతము సీట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బిడ్డలకు 25శాతము సీట్లుఅలాగే యస్సి, యస్‌టి, బిసి, మైరనార్టి అర్థికంగా వెనేకబడ్డ వారి పిల్లలు చదువుకునేందుకు25శాతము సీట్లు కేటాయిస్తారని చేపా ్పరు. దేశ వ్యాప్తంగా 27 కేంద్రీయ విద్యాలయాలు మంజూరుచేయగా అందులో అంధ్రప్రదేశ్‌కు8కేంద్రీయ విద్యాలయాలు, అందులో నంద్యాల జిల్లాలో డోన్ పట్టణంనకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడము సంతోషమన్నారు. ఈ కేంద్రీయ విద్యాలయం వల్ల ప్రతి ఏటా నంద్యాల జిల్లా విద్యార్థులు 960మంది సెంట్రల్ సిలబస్‌తో చదవుకునే అవకాశము ఉందని 63మందికి ఉద్యోగాలు వస్తాయని ఇంత మంచి అదవకాశము డోన్ పట్టణానికి కల్పించిన ప్రదానమంకరతి నరేంద్రమోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జిల్లా ప్రజల తరుపున దన్యవాదాలు తెలిపారు.

# నియజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం : ఎమ్మెల్యే



**ఆలూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త**
ఆలూరు నియజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శనివారం మండలంలోని అరికెర గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలవర్షంతో స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా గురుకులం పాఠశాలలో 700మంది విద్యార్థులు వున్నారని వారికి తాగునీరు లేవని ఉన్న ఆర్ఓ ప్లాంట్ రిపేరిలో ఉందని అందువల్ల విద్యార్థులు ఫ్లోరైడ్ బోరు నీరు తాగి చాలా ఇబ ్బంది పడుతున్నారని అలాగే 35సం॥ల క్రితం నిర్మించిన ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు పడిపోయే దశలో ఉందని కావున కొత్త ట్యాంక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అలాగే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు చెప్పిన విషయాలను తక్షణమే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో గురుకుల పాఠశాల సమస్యలను తీరుస్తానని అన్నారు. కోకన్వీనర్ అరికెర వీరేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్య

**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**చిప్పగిరి,డిసెంబరు 7,ప్రభాతవార్త**



పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్య అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల మద్య ఓ ఆత్మీయ సమావేశం ఉండాలని నిర్ణయించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన చిప్పగిరిలో ఘనంగా నిర్వహించారు. చిప్పగిరి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కళాశాల ప్రిన్సిపల్ సౌజన్య ఆద్వర్యంలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం మండల స్థాయి అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం స్కూళ్లలో కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి విద్యార్థికి మంచి చదువు అందించాలని నిర్ణయించిందన్నారు. దీన్ని పండుగలా ఇప్పటివరకు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు మంచి గుర్తింపు, మంచి విద్యార్హత, చదువులు అందిస్తున్నందుకు ముందుగా కెజిబివి సిబ్బందితో పాటు ప్రిన్సిపల్‌కు, మండల విద్యాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. తన సొంత మండలం సొంత గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయికి ఎదిగి జాతీయ స్థాయిలో చిప్పగిరి పేరు వినబడే విధంగా తీసుకువస్తున్నారంటే అది తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల నైపుణ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఇజాజ్ మహమ్మద్, ఎంపిడిఓ అల్లాబకాష్, ఎస్ఐ సతీష్‌కుమార్, ఈఓపిఆర్‌డి బాలన్న, ఎంఈఓ సావిత్రి, ఎంఈఓ-2 శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్, రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలు భవిష్యత్తు దేశానికి ముఖ్యం

**- ఎమ్మెల్యే బివి**

**ఎమ్మిగనూరు,డిసెంబర్07 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో తల్లిదండ్రలు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేల కార్యక్రమాలు శనివారం ఘనంగా పలు కళాశాలలు, పాఠశాలలు నందు నీర్వహించుకోన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర కళశాలలో నిర్వహించిన కార్యక్రామానికి ముఖ్యతిథిగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి పాలో ్గన్నారు. ఈసందర్భంగా తల్లిదండ్రలును ఉద్యేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయస్సులో ఎనోన్న తప్పులు చేసినా సర్దిచెంపి వారిని ఇబ్బందలకు గురికాకుండా చూస్తము కాని చిన్న వయస్సులో వారికి చెప్పే మాటాలు వారి భవిష్యత్తు దేశానికి ముఖ్యంగా ఉంటుదని కావ్ను క్రమశీక్షణతో పిల్లలు ఎదగాలని అలగే వారి అన్ని రంగాల్లలో రాణించేవిధంగా తల్లిదండ్రులు చూసికోవాలని విద్యర్తి దశ నుండె పిల్లలు ఎదుగుదల మొదలవుతుందని తల్లిదండ్రులు పిల్లలకు ప్రాణాం పోస్తే ఉపాధ్యాయులు వారి జీవితాలను ఎదుగదలను నేర్పిస్తారాన్నరు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం పిల్లకు అన్నివిదాలుగా సహయ సహాకారాలు అందిస్తుందని కావున్న పిల్లలకు పాఠశాలకు పంపాలని ఉపాధ్యాయులు వారికి మంచి విద్యను అందిస్తరిన తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు టిడిపి నాయకులు పాల్గోన్నారు.

# గిరిజన పిల్లలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

**- ఎమ్మెల్సీ ఇషాక్ బాషా**



**నంద్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీచర్లు లేక గాడితప్పుతున్న గిరిజన గురుకులాలు. గిరిజన గురుకుల పాఠశాలల్లో పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థిని విద్యార్థులు అయోమయంలో పడ్డారని గిరిజన పిల్లల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం చేసో్తందని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మండిపడ్డారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన గురుకుల బాలుర, బాలికల పాఠశాలల్లో పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థులు అయోమయంలో పడ్డారని, పాఠశాలకు చెందిన పొరుగు సేవల ఉపాధ్యాయులు వారిని ఒప్పంద ఉద్యోగులుగా గుర్తించాలని వేతనాలు పెంచాలని కోరుతూ గత 25 రోజుల నుంచి విధులు బహిస్కరించారన్నారు. 25 రోజులు ఉపాధ్యాయులు రోడ్డుకెక్కి ధర్నాలు, రాస్తారోకోలు, శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థినిలే గురువులుగా మారాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందన్నారు. వేతనాలు పెంచాలని పాఠశాలలను బహిష్కరిస్తే గిరిజన విద్యార్థులకు బోధించేది ఏవరు ప్రభుత్వాన్ని నిలదీశారు. టీచర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే కాకుండా గురుకుల అవుట్‌సోర్సి ంగ్ ఉపాధా ్యయులకు, అధ్యాపకులకు అయా రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్స్ నుంచి షోకాజ్ నోటీసులు ఇవ్వడం దారుణమైన చర్య అన్నారు. అశ్రమ పాఠశాల నుండి గురుకులాల్లో పాఠాలు చెబితే మరి ఆశ్రమ పాఠశాలల్లో చదివే పిల్లల పరిస్థితి ఏమిటన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి చేస్తున్న ప్రకటనలు ఉపాధ్యాయులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నాయన్నారు ఉద్యోగాలకు ఎటువంటి ధోకా లేదని మీకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని మాయ మాటలుచెబుతున్నారన్నారు. 10వ తరగతి విద్యార్థులే గురువులుగా మారి పాఠాలు చెబుతుంటే మిగతా విద్యార్థులు రాతపుస్తకాల్లో రాసుకుంటున్నారన్నారు. కొందరు స్కూల్‌కు పోవడమే మానేశారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు విధులు బహిష్కరించడంతో విద్యార్థులు దిక్కుతోచని సి ్థతిలో ఉండిపోతున్నారన్నారు. 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు దగ్గరపడడంతో ఉపాధ్యాయులు లేకపోతే ఎలా పాస్ అవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు. శాసన మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రస్తావించినా చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీచర్ల జీతాల పెంపుపై నిర్ణయం తీసుకోకపోతే గిరిజన బిడ్డలకు ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా హెచ్చరించారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరిస్తాం

**:- ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యొక్క సమస్యలపై నేను లోకల్‌గా మీ అందరితో చర్చించి దానికి సంబంధించినటువంటి వివరాలని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు.

# వార్తకు స్పందన

**- ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పై విచారణ**



**ఆలూరు రూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో ప్రభుత్వ స్థలాల కబ్జా పై ప్రభాతవార్తలో దర్జాగా ప్రభుత్వ స్థలాల కబ్జా అనే శీర్షిక ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు బళ్లారి చెక్‌పోస్ట్ సర్కిల్ ఉన్న వెటర్నరీ ఆసుపత్రి సమీపంలోని గ్రామకంఠం 747బి ప్రభుత్వ స్థలంలో కొందరు బంకులు ఏర్పాటుచేసుకుని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్ గోవింద్‌సింగ్ ఆదేశాల మేరకు విలేజ్ సర్వేయర్ దేవేంద్ర నాయక్ శనివారం సదరు స్థలం ఇది రెవెన్యూ పరిధిలోకి వస్తుందా లేదా పంచాయతీ పరిధిలోకి వస్తుందా అని పరిశీలించారు. ఆ స్థలం పంచాయతీ పరిధిలోని గ్రామకంఠం పరిధిలోకి వస్తుందని ఆయన తెలిపారు. ఈ విషయం పై రాతపూర్వకంగా తహసీల్దార్‌కు తెలియజేశానని ఆయన తెలిపారు. ఈ విషయం పై సర్వేయర్ పంచాయతీ సెక్రటరీని అడగ్గా ఆ స్థలాల్లో బంకులు ఏర్పాటుచేసుకోవడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని పంచాయతీ సెక్రటరీ తెలిపారన్నారు. దీని పై ఉన్నతాధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం..!

**- చదువుతోనే ఏదైన సాధించవచ్చు**
**- పిల్లల భవిష్యత్తు కోసం అందరు కలిసిమెలసి ఉండాలి**




**దేవనకొండ(కప్పట్రాళ్ల), డిసెంబరు 7,ప్రభాతవార్త**
ఫ్యాక్షన్‌తో గ్రామస్తులు ఎంతో నష్టపోయారని ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయనతో పాటు ఎస్‌పి బిందుమాధవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఐజి ఆకె రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 40వేల పాఠశాలల్లో మెగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం పాఠశాల అభివృద్ధికి శుభసూచికమన్నారు. కప్పట్రాళ్ల గ్రామాన్ని రాష్ట్రంలోనూ, దేశంలోనే కాకుండ ప్రపంచంలోనే అన్నింటిలో మొదటి స్థానంలో ఉండేలా గ్రామస్తులు ఐకమత్యంతో ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలో చదివే పిల్లలను తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలసలు తీసుకెళ్లకుండ చదువుకు నేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు వలసలు వెళ్లకుండ గ్రామంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం అందరు కలిసిమెలసి ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుదామని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ పిల్లలందరు చక్కగా చదువుతున్నారని ఇక్కడ లైబ్రరీ ఉండడంతో గొప్ప వ్యక్తుల పుస్తకాలు చదివితే అవి మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపియన్ ప్రారంభమైందని ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే గంజాయిని సమిష్టిగా నిరోధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, అక్రమ రవాణా జరిగితే ట్రోల్‌ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌లు కప్పట్రాళ్ల గ్రామ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తదనంతరం సేట్రీస్ ద్వారా నిర్మించిన న్యూట్రీ గార్డెన్‌ను ప్రారంభించడంతో పాటు సేట్రీస్ ద్వారా గ్రామంలోని ముద్రాయని కుంట పూడికతీయుట మరియు సుందరీకరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నాగేష్‌బాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, దేవనకొండ సిఐ వంశీనాథ్, సర్పంచ్ చెన్నమ నాయుడు, ఎంపిటిసి రూపమ్మ, తాన సంస్థ ప్రతినిధి పొట్లూరి రవి, దేవీ యాడ్స్ మేనేజర్ విజయభాస్కర్, వ్యవసాయాధికారి అక్బర్ భాషా, ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, సుభాన్, వైసిపి నాయకులు దివాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.